News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :208 | ఖమ్మం | గురువారం, సెప్టెంబర్ 3, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కాంగ్రెస్‌లో కొత్తవాళ్ల పెత్తనాన్ని సహించబోను 3



- కాంగ్రెస్‌ను కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారు
- నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం కాదు
- కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు


## 3,300 మంది ఉద్యోగుల తొలగింపు

- పునర్వ్యవస్థీకరణే కారణమన్న సీఈవో 4
- 30 వేలకు పడిపోనున్న ఉద్యోగుల సంఖ్య




## మరో పదిమంది నకిలీ వైద్యులు

వివిధ ప్రాంతాల్లో దాడి చేసి పట్టుకున్న పోలీసులు 2



## రంగంలోకి మిలిటరీ ఇంటెలిజెన్స్

- ఆర్మీ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ కలకలం
- 12 ఆయుధాలు.. 1,912 తూటాలు మాయం
- 'ఇంటి దొంగల' ప్రమేయంపైనా అనుమానం 2
- సీసీ కెమెరాలో అనుమానాస్పద బైక్
- పలువురు అనుమానితులను విచారిస్తున్న పోలీసులు





# 'ఇన్వెస్ట్ తెలంగాణ'లో రక్షణ ఎక్స్‌పో

### ప్రారంభించాలంటూ రాజ్‌నాథ్‌కు రేవంత్ ఆహ్వానం

- డిసెంబర్ 7 నుంచి భారత్ ఫ్యూచర్ సిటీలో సమ్మిట్
- ఎయిర్‌షోకు సూర్యకిరణ్, సారంగ్ బృందాలను కోరిన సీఎం
- త్రివిధ దళాల అత్యాధునిక వ్యవస్థల ప్రదర్శనకు విజ్ఞప్తి
- ఆదిలాబాద్ విమానాశ్రయానికి మరో 750 ఎకరాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026'కు హాజరుకావాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. సమ్మిట్‌లో భాగంగా నిర్వహించే 'రక్షణ ఎక్స్‌పో-2026'ను ప్రారంభించాలని కోరారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ సదస్సును నిర్వహించనున్నట్లు వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రాజ్‌నాథ్‌సింగ్‌తో రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ

మిగతా 2 లో

## విమానాశ్రయాలను త్వరగా పూర్తి చేయండి

కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సీఎం రేవంత్ భేటీ 2



## ముందు రేవంత్‌పై చర్యలు తీసుకోండి!

- హైకమాండ్ ఎదుటే కొండా సురేఖ సంచలన సవాల్
- నాపై చర్యలకంటే ముందు సీఎం వ్యవహారంపై విచారణ చేయాలి
- 'పదేళ్లు నేనే సీఎం' అని ఎలా చెబుతారు?
- రెడ్లకు ఒక న్యాయం.. బీసీలకు మరో న్యాయమా? 2



## రేషన్ బియ్యం పంపిణీ గడువు పొడిగింపు

మరో 5 రోజుల పాటు పొడిగిస్తూ నిర్ణయం 2



## వెయ్యి రోజుల పాలన.. దగా పాలన!

- అన్నిరంగాల్లో కాంగ్రెస్ విఫలం: కేటీఆర్
- మేనిఫెస్టోనే శతాబ్దపు అతిపెద్ద మోసమని విమర్శ
- రూ.4.50 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ
- రుణమాఫీ.. ఉద్యోగాలు.. పెన్షన్లలో మోసమేనని ధ్వజం
- కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల 3






## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

- అమెరికా-ఇరాన్ మధ్య పరస్పర దాడులు
- ఇరాక్, జోర్డాన్ వైపు ఇరాన్ క్షిపణులు
- కువైట్, బహ్రెయిన్‌లోనూ పేలుళ్ల కలకలం
- 13 క్షిపణులను కూల్చేశామన్న జోర్డాన్
- అమెరికాకు ఇరాన్ తీవ్ర హెచ్చరిక 4

## కూకట్‌పల్లిలో భూముల ధరలకు రెక్కలు

- గజానికి గరిష్ఠంగా రూ.2.70 లక్షలకు విక్రయం 3



# ర్యాలంపాడు కాలువ వద్ద కిరాణా షాపులో బరితెగించిన గుర్తు తెలియని దొంగలు...

రూ. 40 వేల విలువైన వస్తువులు, పెట్రోల్, నగదు దోపిడీ...



**ధరూర్ సెప్టెంబర్ 2 :** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలపరిధిలోని ర్యాలంపాడు కాలువ సమీపంలో ఉన్న ఒక కిరాణా దుకాణమే లక్ష్యంగా గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి వేళ భారీ చోరీకి పాల్పడ్డారు. షాపు తాళాలు మరియు లోపలి సెటప్‌ను పూర్తిగా పగలగొట్టి లోపలికి చొరబడ్డారు.
దుకాణంలో భద్రపరిచిన పెట్రోల్, కౌంటర్‌లో ఉన్న నగదుతో పాటు సుమారు 40 వేల రూపాయల కంటే ఎక్కువ విలువైన ఖరీదైన సామగ్రిని దొంగలు ఎత్తుకెళ్లారు. ఉదయం దుకాణదారుడు వచ్చి చూసేసరికి షాపు కౌంటర్, తాళాలు ధ్వంసమై ఉండటాన్ని గమనించి ఆందోళనకు గురయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి, క్లూస్ టీమ్ సహాయంతో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాలువ పరిసర ప్రాంతాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

# పెంచికలపాడు గ్రామంలో విద్యుత్ వృథా --- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు...

- పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు.. అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం...

**గట్టు సెప్టెంబర్ 2:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు గ్రామంలో పలు ప్రాంతాల్లో వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయి. దీంతో విద్యుత్ వృథా అవుతున్నప్పటికీ సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.



రాత్రివేళ ప్రజలకు వెలుతురు అందించేందుకు ఏర్పాటు చేసిన వీధి దీపాలు పగటి సమయంలో కూడా వెలుగుతుండటంతో ప్రభుత్వ విద్యుత్ వృథా అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను అధికారులు గుర్తించి వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.
పగటిపూట వీధి దీపాలు వెలగకుండా అవసరమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు, పనిచేయని స్విచ్‌లు లేదా టైమర్లను వెంటనే సరిచేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# పల్లె దవాఖానపై నిర్లక్ష్యం ఆరోపణలు..

సర్పంచ్ అంజనేయులు గ్రామ వైద్య సేవలపై దృష్టి సారించాలని ప్రజల విజ్ఞప్తి...




**గట్టు సెప్టెంబర్ 2 :** జోగులంబ గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు గ్రామంలో పల్లె దవాఖాన నిర్వహణపై గ్రామ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పల్లె దవాఖాన అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.
గ్రామ ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించాల్సిన పల్లె దవాఖానపై గ్రామ పాలకవర్గం తగిన శ్రద్ధ చూపడం లేదని వారు పేర్కొంటున్నారు. దీంతో చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు కూడా ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
గ్రామ సర్పంచ్ కె. అంజనేయులు పల్లె దవాఖాన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత వైద్యశాఖ అధికారులతో మాట్లాడి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. పల్లె దవాఖానను సక్రమంగా నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# షాద్ నగర్ లో వైయస్సార్ వర్ధంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే



- శత్రువులు కూడా అభినందించే గొప్ప నాయకుడు "వైఎస్సార్"
- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన దైవం వైయస్సార్
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- షాద్ నగర్ లో ఘనంగా వైఎస్ వర్ధంతి
- వైయస్ సేవలను సభలో పెద్ద ఎత్తున కొనియాడిన కాంగ్రెస్ నేతలు
- విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తదితర నేతలు

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 02** శత్రువులు కూడా అభినందించే గొప్ప నాయకుడు "వైఎస్సార్" అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్"వీర్లపల్లి శంకర్" కొనియాడారు. అదేవిధంగా
తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన మహా నాయకుడు వైయస్ రాజశేఖర రెడ్డి అని మరో నేత స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నూతన వైయస్ విగ్రహాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వర్ధంతి సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి గ్రామాల నుండి పెద్ద ఎత్తున వైయస్ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్ధంతి సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. రాజశేఖర రెడ్డి అంటే సంక్షేమం.. సంక్షేమం అంటే రాజశేఖర రెడ్డి అని కొనియాడాడు.
వైఎస్ రాజశేఖరరెడ్డి 2009వ సంవత్సరం, సెప్టెంబర్ 2వ తేదీన రచ్చబండ కార్యక్రమానికి హాజరవుతూ నల్లమల అటవీ ప్రాంతంలోని పావురాలగుట్టలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారని, 2004 నుంచి 2009 వరకు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయారన్నారు. ఆయన మరణించి 17 సంవత్సరాలు అవుతున్నా ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేశారన్నారు.
మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..
'తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన మహా నాయకుడు వైయస్ఆర్ అని ఆయన యుగానికి ఒక్కడు అని అన్నారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప వ్యక్తి వైయస్ఆర్ అని ఆయన అమలు చేసిన పథకాలను దేశంలో ఎన్నో రాష్ట్రాలు అమలు చేశాయన్నారు.
రాజశేఖర్ రెడ్డి భౌతికంగా ప్రజలకు దూరమైనా ప్రజల గుండెల్లో ఆయన కొలువై ఉన్నారనీ అంబులెన్స్ కుయ్ కుయ్ అనే శబ్దంలో ఉన్నారని గుర్తు చేశారు. ' పేదల కోసం ఆరోగ్యశ్రీ ,ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి వైయస్ఆర్ అని, సంక్షేమానికి సంతకం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన ప్రజలకు దూరమై 17 సంవత్సరాలు గడిచినా ప్రజల గుండెల్లో మాత్రం ఆయన కొలువై ఉన్నారు' అని కొనియాడారు. స్థానిక నేత ఇబ్రహీం వైయస్సార్ విగ్రహ ఏర్పాటుకు రాత్రింబవళ్లు కృషి చేసి ఏర్పాటు చేసినందుకు ప్రతాపరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న బాలికల పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ 17 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి, షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కొత్తూరు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ లు చల్ల శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,
మండల కాంగ్రెస్ అధ్యక్షు లు రాయ్ కల్ శ్రీనివాస్, కుమార స్వామి గౌడ్, పురుషోత్తం రెడ్డి, అన్మగల్ల రమేష్, ఎల్లారం శేఖర్ రెడ్డి,జాకరం చంద్ర శేఖర్,పట్టణ అధ్యక్షుడు నల్ల మోని శ్రీధర్,
మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,కౌన్సిలర్లు రాజు నాయక్, కొప్పునూర్ ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ నేతలు చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, జమ్రుత్ ఖాన్, కొంకల్ల చెన్నయ్య,ధంగు శ్రీనివాస్ యాదవ్, కేకే కృష్ణ, కట్ట వెంకటేష్ గౌడ్,శ్రీను నాయక్, అంబటి ప్రభాకర్, ఖాదర్ ఘోరీ,చంద్ర పాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ,జాంగారి రవి, సోలిపూర్ శ్రీశైలం గౌడ్, అన్నారం రాములు గౌడ్,తుపాకుల శేఖర్ ముదిరాజ్, కరుణాకర్, లింగారెడ్డి గూడ అశోక్, ముబరక్, దాకం మనీష్, రవితేజ చిన్న, జాంగారి జంగయ్య, హైదర్ ఘోరీ, లయక్ బాయి,సత్య నారాయణ రెడ్డి, విష్ణువ్ రెడ్డి,నక్క బాలరాజు యాదవ్, బాలు నాయక్, పుల్లారెడ్డి, లింగరం యాదయ్య,మల్లేష్ గౌడ్, తంగేడ్ పల్లి శంకర్, శర్ఫొద్దీన్, నిరటి వాసు, గంగనమోని సత్తయ్య, మహిళ కాంగ్రెస్ నేతలు రమాదేవి, నాగమని,
సర్పంచులు వెల్జర్ల ఆర్ బాబు నాయక్, గంట్ల వెల్లి మాజీ సర్పంచ్ యాదయ్య, సర్పంచ్ సంఘాల నేతలు కొమ్ము కృష్ణ, శివారెడ్డి, చందు నాయక్, శ్రీను నాయక్, మంకల శ్రీశైలం, శివ రాములు, భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ,వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు

# షాద్‌నగర్‌లో గులాబీమయం..




- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల నిప్పులు
- 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో నిరసన..
- వందలాదిగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ నిరసన
- కాంగ్రెస్ 1000రోజుల పాలనపై టిఆర్ఎస్ చార్జ్ షీట్

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 02 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజా పాలన కంటే అవినీతి, అసమర్థత, అరాచక పాలన కొనసాగుతోందని బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ అధిష్ఠానం విడుదల చేసిన చార్జ్‌షీట్ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.
షాద్‌నగర్ చౌరస్తా నుంచి రోడ్డు పొడవునా సుమారు 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ ఏర్పాటు చేసిన ఈ భారీ ఫ్లెక్సీతో చౌరస్తా గులాబీమయంగా మారింది.
మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, యువత వందలాదిగా తరలివచ్చారు. దీంతో షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా పక్కన ఉన్న రహదారి బీఆర్ఎస్ శ్రేణులతో కిక్కిరిసిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీపీ యువనేత వై రవీందర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, ఎమ్మె సత్యనారాయణ లాంటి నేతలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు, యూరియా, సాగునీరు వంటి అంశాల్లో ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, యువనేత రవీందర్ యాదవ్, పార్టీ నాయకులు ఎం. సత్యనారాయణ, వంకాయల నారాయణరెడ్డి, దేవేందర్ యాదవ్, ఈట గణేష్, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ఇతర బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులు, యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తల భారీ రాకతో షాద్‌నగర్ చౌరస్తా కొద్దిసేపు బీఆర్ఎస్ జెండాలు, నినాదాలతో మారుమోగింది..

# వెంకటాపురానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలి.

జిల్లా పరిపాలన అధికారికి సర్పంచ్ కర్ణకంటి కమలమ్మ యాదయ్య వినతి.



**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 2.** వలిగొండ: వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ పంచాయతీకి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని వెంటనే నియమించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కర్ణకంటి కమలమ్మ యాదయ్య జిల్లా పరిపాలన అధికారి అంజిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి రెండు గ్రామాల బాధ్యతలు నిర్వహిస్తుండటంతో వెంకటాపురం గ్రామానికి పూర్తిస్థాయిలో సమయం కేటాయించలేకపోతున్నారని, దీంతో గ్రామ పాలనతో పాటు ప్రజల సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె తెలిపారు.
గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సర్పంచ్ కోరారు. గ్రామంలోని శ్మశానవాటిక వరకు, ఆరూరు--వేములకొండ రోడ్డు నుంచి మత్స్యగిరిగుట్ట వరకు సీసీ రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యగిరిగుట్టపై శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ స్థానంలో నూతన వాటర్ ట్యాంక్ నిర్మించాలని, గ్రామంలో నూతన పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అన్ని గ్రామాల మాదిరిగానే వెంకటాపురం గ్రామానికి కూడా అభివృద్ధి నిధులు కేటాయించి మౌలిక వసతులను కల్పించాలని సర్పంచ్ కర్ణకంటి కమలమ్మ యాదయ్య కోరారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపే లక్ష్యం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సికె.న్యూస్.ప్రతినిధి.ఆదిలాబాదు:** విద్యార్థులకు బోధనతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు విభిన్న కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు 'మై సెల్ఫ్' కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో మై సెల్ఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ స్పైర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ ఏంఓయూ కుదుర్చుకొని, సంబంధిత పోస్టర్ ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వృత్తి నైపుణ్యాలను తీర్చిదిద్దడమే ధ్యేయంగా ఈ మై సెల్ఫ్ కార్యక్రమాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలోని ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. బాల వికాస్ ఫౌండేషన్, కీ-స్టోన్ సంస్థల సహకారంతో పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు, ఫర్నిచర్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. సాధారణంగా విద్యార్థులు ఇంజనీరింగ్, మెడిసిన్ రంగాల వైపే మొగ్గు చూపుతారని, అయితే 'మై సెల్ఫ్' ప్రాజెక్ట్ ద్వారా సైబర్ సెక్యూరిటీ, ఫ్యాషన్ టెక్నాలజీ వంటి అనేక నూతన వృత్తి నిపుణ మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారి ఆసక్తులకు తగినట్లు ప్రోత్సహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని, ఉపాధ్యాయులను 'మై సెల్ఫ్' మెంటర్లుగా తీర్చిదిద్దడానికి త్వరలో ప్రత్యేక ఓరియంటేషన్ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.




ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి మాధవి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీ లక్ష్మీ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి

- వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- శత్రువులు సైతం అభినందించే గొప్ప నాయకుడు వైఎస్సార్: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 2**
తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన మహానేత వైఎస్సార్: మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి
షాద్‌నగర్, సెప్టెంబర్ 2:
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో ఆయన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఫరూక్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన నూతన వైఎస్సార్ విగ్రహాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా నిర్వహించిన వర్ధంతి సభకు షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.
సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. "శత్రువులు కూడా అభినందించే గొప్ప నాయకుడు వైఎస్సార్" అని కొనియాడారు. రాజశేఖర్‌రెడ్డి అంటే సంక్షేమం.. సంక్షేమం అంటే రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, విద్యార్థుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.
2009 సెప్టెంబర్ 2న రచ్చబండ కార్యక్రమానికి హాజరవుతూ నల్లమల అటవీ ప్రాంతంలోని పావురాలగుట్ట వద్ద జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్సార్ మృతి చెందారని గుర్తు చేశారు. 2004 నుంచి 2009 వరకు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. వైఎస్సార్ మరణించి 17 సంవత్సరాలు గడిచినా ప్రజల గుండెల్లో ఆయన స్థానం ఏమాత్రం చెక్కుచెదరలేదన్నారు.

### యుగానికి ఒక్కడే వైఎస్సార్

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. "తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన మహానాయకుడు వైఎస్సార్.. ఆయన యుగానికి ఒక్కడే" అని అన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దేశంలోని అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేశాయని తెలిపారు.
వైఎస్సార్ భౌతికంగా ప్రజలకు దూరమైనా.. ప్రజల గుండెల్లో మాత్రం చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రతాప్‌రెడ్డి అన్నారు. పేదల కోసం ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని, "సంక్షేమానికి సంతకం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి" అని కొనియాడారు.
వైఎస్సార్ విగ్రహ ఏర్పాటుకు రాత్రింబవళ్లు కృషి చేసిన స్థానిక నేత ఇబ్రహీంను ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అభినందించారు.





### విద్యార్థులకు పండ్ల పంపిణీ

వర్ధంతి కార్యక్రమం అనంతరం సమీపంలోని బాలికల పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు.

### భారీగా హాజరైన కాంగ్రెస్ నాయకులు

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మామిడి శ్యామ్‌సుందర్‌రెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజుగౌడ్, కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు చల్ల శ్రీకాంత్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
అలాగే మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, కుమారస్వామిగౌడ్, పురుషోత్తంరెడ్డి, అన్మగల్ల రమేష్, ఎల్లారం శేఖర్‌రెడ్డి, జాకారం చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, కౌన్సిలర్లు రాజునాయక్, కొప్పునూర్ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, జమ్రుత్ ఖాన్, కొంకల్ల చెన్నయ్య, ధంగు శ్రీనివాస్ యాదవ్, కేకే కృష్ణ, కట్ట వెంకటేష్‌గౌడ్, శ్రీనునాయక్, అంబటి ప్రభాకర్, ఖాదర్ ఘోరీ, చంద్రపాల్‌రెడ్డి, కొమ్ము కృష్ణ, జాంగారి రవి, సోలిపూర్ శ్రీశైలం గౌడ్, అన్నారం రాములుగౌడ్, తుపాకుల శేఖర్ ముదిరాజ్, కరుణాకర్, లింగారెడ్డిగూడ అశోక్, ముబారక్, దాకం మనీష్, రవితేజ చిన్న, జాంగారి జంగయ్య, హైదర్ ఘోరీ, లయక్ బాయి, సత్యనారాయణరెడ్డి, విఘ్నేష్‌రెడ్డి, నక్క బాలరాజు యాదవ్, బాలు నాయక్, పుల్లారెడ్డి, లింగరం యాదయ్య, మల్లేష్‌గౌడ్, తంగేడ్‌పల్లి శంకర్, శర్పొద్దిన్, నిరటి వాసు, గంగనమోని సత్తయ్య, మహిళా కాంగ్రెస్ నాయకులు రమాదేవి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.
సర్పంచులు వెల్జర్ల ఆర్.బాబు నాయక్, గంట్లవెల్లి మాజీ సర్పంచ్ యాదయ్య, సర్పంచ్ సంఘాల నాయకులు కొమ్ము కృష్ణ, శివారెడ్డి, చందు నాయక్, శ్రీనునాయక్, మంకల శ్రీశైలం, శివరాములు, భాస్కర్‌గౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలన.. వెయ్యి అబద్ధాలు!

- ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి రేవంత్‌రెడ్డి..? హామీలు అమలు చేసే వరకు పోరాటం ఆపేది లేదు: అంజయ్య యాదవ్
- కాంగ్రెస్ పాలనను నిరసిస్తూ షాద్‌నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ భారీ ఆందోళన.. 420 హామీలపై 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన

**సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 2:**కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ విమర్శించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బుధవారం షాద్‌నగర్ పట్టణ కూడలిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంజయ్య యాదవ్ పిలుపుతో నియోజకవర్గం నలుమూలల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో షాద్‌నగర్ చౌరస్తా గులాబీమయంగా మారింది.
ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు గడిచినా ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500, వికలాంగులకు రూ.6,000 పెన్షన్, రైతుబంధు పెంపు, ఆసరా పెన్షన్ల పెంపు వంటి హామీల పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని ఆయన పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో వైకుంఠధామాలు, ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేశామని గుర్తుచేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎత్తిచూపుతూ 420 హామీలతో రూపొందించిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని అంజయ్య యాదవ్ హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, నరేందర్, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబల్ నాయక్, మాజీ స్త్రీ, శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, వి. నారాయణరెడ్డి, ఎమ్మె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
అలాగే మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్లు, మాజీ వైస్ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, బీఆర్ఎస్ మండల, గ్రామ, మున్సిపాలిటీ, వార్డు అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, యువత, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ విఫల పాలనపై బీఆర్ఎస్ పోరుబాట

- బోథ్‌లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా -- 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన
- 420 హామీల బాకీ కార్డుతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సెల్ఫీ
- దద్దరిల్లిన బోథ్ అంబెడ్కర్ చౌరస్తా
- తెలంగాణలో లంకె బిందెలు లేకపోవచ్చు - కానీ తెలంగాణ దేశానికే అక్షయ పాత్ర

**సి కే న్యూస్** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన 7 రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా బోథ్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.
ఈ ధర్నాకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు.
ఈ సందర్భంగా ప్రజలకు "బాకీ కార్డులు" అందజేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను, వాటి అమలులో వైఫల్యాలను ఎత్తిచూపారు. అనంతరం 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ బాకీ కార్డుతో సెల్ఫీ దిగుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వినూత్న రీతిలో నిరసన తెలిపారు.
ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.



"ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. హామీల అమలులో విఫలమైన ప్రభుత్వాన్ని ప్రజల ముందు ఎండగట్టడమే బీఆర్ఎస్ పోరాటం" అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు.
ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా, బోథ్ నియోజకవర్గ ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం మరింత ఉధృతం చేస్తుందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించే వాళ్ళు బోథ్ కు వచ్చి 100 పడకల ఆసుపత్రి చూడాలన్నారు. కచ్చితంగా బోథ్ రెవెన్యూ డివిజన్ కోసం పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

- అత్యాశకు పోతే సైబర్ మోసాలకు గురయ్యే ప్రమాదం
- సైబర్ నేరాలపై అవగాహనతో కూడిన పోస్టర్ ఆవిష్కరణ.
- సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలి
- సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 ను సంప్రదించాలి.
- ప్రతినెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగృతి దివస్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్




**సికె.న్యూస్.ప్రతినిధి.ఆదిలాబాద్** ప్రతినెల మొదటి బుధవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు కార్యాలయాల పరిధిలో నిర్వహించే సైబర్ జాగృతి దివస్ సందర్భంగా ఈరోజు ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియాను అప్రమత్తంగా వినియోగించాలని, గుర్తుతెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు, మెసేజ్‌లు, లింకులు, ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాల్లో అత్యాశకు గురైతే మోసపోయే అవకాశం ఉందని గుర్తించాలి అని సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని, అధిక లాభాలు వస్తాయని చెప్పే ఆఫర్లను నమ్మవద్దని తెలిపారు.
సైబర్ నేరగాళ్లు వివిధ ప్రాంతాల్లో, కొన్ని సందర్భాల్లో విదేశాల్లో ఉండి కూడా నేరాలకు పాల్పడుతున్నారని, వారి పట్ల అప్రమత్తత మరియు అవగాహనతోనే సైబర్ మోసాలను అడ్డుకోవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.
ముఖ్యంగా జరుగుతున్న సైబర్ మోసాలు
కేవైసీ ఫ్రాడ్
డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు
ఫేక్ బాబా/ఆధ్యాత్మిక మోసాలు
సోషల్ మీడియా ఫ్రాడ్
ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్
మ్యాట్రిమోని ఫ్రాడ్
నకిలీ లింకులు, మెసేజ్‌ల ద్వారా జరిగే మోసాలు
వంటి సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ నైలు, ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. సునీల్ కుమార్, ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అతిక్ బేగం, ఐ4జ ఏఎస్ఐ సురేందర్, పోలీసు సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు-- ఉపాధ్యాయుల సమన్వయం




**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 03 2026:** ఏన్కూర్ మండలం మూలపోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం బుధవారం నిర్వహించారు. విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు శాతం, క్రమశిక్షణ, వ్యక్తిగత అభివృద్ధి, పాఠశాల--ఇంటి మధ్య సమన్వయం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.
విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు పాఠశాల యాజమాన్యం చేపడుతున్న కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంతో పాటు, వారి చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులు సూచించారు. ప్రతిరోజూ పిల్లల అభ్యసన తీరును పరిశీలిస్తూ ఉపాధ్యాయులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని కోరారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. నాగరాజు, డిప్యూటీ వార్డెన్ డీఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సృజనాత్మకతను పెంపొందించేలా పాఠశాలలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
అనంతరం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు దుస్తులు, బ్యాగులు, బెడ్‌షీట్లను ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల చేతుల మీదుగా అందజేశారు.
సమావేశంలో తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు, సూచనలను వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.
కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. శోభన్, బి. రవి, బి. సక్రాం, బి. సింగ్య, జే. నాగేశ్వరరావు, ఎం. చందర్రావు, పాయం శ్రీనివాస్, డి. వెంకటరమణ, బి. శారదాభాయి, హర్యానాయక్, ఉషశ్రీతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, గోపి, నాగమల్లేశ్వరి, మోహన్‌రావు, ప్రసాద్, బసవయ్య, ఎస్. రమేష్, రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు గుండెల్లో చిరస్థాయిగా మహానేత వైఎస్ఆర్

శీలం శ్రీను ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు
సంక్షేమానికి చిరునామా వైఎస్ఆర్.. రైతు సంక్షేమమే ఆయనకు తొలి ప్రాధాన్యత





**సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 2** దమహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని షాద్‌నగర్‌లో వైఎస్ఆర్సీపీ యువనేత శీలం శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ.. తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. రాజశేఖరరెడ్డి పేరు చెబితేనే సంక్షేమం గుర్తుకొస్తుందని, పేదలు, రైతులు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు.

2004 నుంచి 2009 వరకు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని శీలం శ్రీను తెలిపారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం వైఎస్ఆర్ తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.

వైఎస్ఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పేదల కోసం చేసిన సేవలు, రైతుల పట్ల చూపిన ఆప్యాయత ప్రజల హృదయాల్లో ఆయనను సజీవంగా ఉంచాయని అన్నారు. వైఎస్ఆర్ మరణించి 17 సంవత్సరాలు గడిచినా ప్రజల గుండెల్లో ఆయనకు ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదని శీలం శ్రీను పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమాని రమాదేవి, పత్తి సంతోష్, కుంటోళ్ల నరేష్, జహంగీర్, ఈదులపల్లి నర్సింహా, మనసాని రాంరెడ్డి, ఇసాక్, ఆవ శివ, చెన్నయ్య గౌడ్, ప్రవీణ్, సందీప్, ప్రకాష్ చారి, వెంకటేష్, గిరిబాబు, శ్రీనివాస్ రెడ్డి, నయూమ్ తదితరులు పాల్గొని మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళులర్పించారు.

# పేదల ఆశాజ్యోతుల వర్ధంతి వేడుకలు ఘనంగా, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



**సెప్టెంబర్ 02 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ ఆధ్వర్యంలో గాంధీ స్టాచ్ వద్ద సెప్టెంబర్ 2 ఇద్దరు గొప్ప నాయకుల వర్ధంతి.

డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత
జననం 1949 జూలై 8, కడప జిల్లా పులివెందుల
మరణం 2009 సెప్టెంబర్ నల్లమల అడవుల్లో హెలికాప్టర్ ప్రమాదంలో. ఈరోజుకి 17వ వర్ధంతి.
ఆయనను ప్రజలు దేవుడిలా చూసేవారు. కారణం:
ఆరోగ్యశ్రీ పేదవాడికి కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం ఇచ్చిన మొదటి నాయకుడు.
ఫీజు రీయింబర్స్మెంట్ ఎంత ఖరీదైన చదువైనా ప్రభుత్వమే కట్టే పథకం తెచ్చారు.
108, 104 అంబులెన్స్, పావలా వడ్డీ, ఇందిరమ్మ ఇళ్ళు, జలయజ్ఞం లాంటి 50కి పైగా సంక్షేమ పథకాలు ఆయన చలవే.
రైతు బిడ్డగా, రైతులకు ఉచిత కరెంటు ఇచ్చారు.
పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్లి, ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ఏకైక నాయకుడు.
చెరుకు ముత్యంరెడ్డి వర్ధంతి
మన ఉమ్మడి మెదక్ జిల్లా బిడ్డ, మాజీ మంత్రి వర్యులు
సొంత ఊరు సిద్దిపేట జిల్లా తొగుట మండలం తుక్కాపూర్ / వెంకటాపూర్
మరణం 2019 సెప్టెంబర్ 02 ఈరోజుకి 7వ వర్ధంతి.
ఆయన ప్రస్థానం
సర్పంచ్ గా మొదలుపెట్టి, దుబ్బాక, దొమ్మాట నుండి 04 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.
తెలుగుదేశం ప్రభుత్వంలో పౌరసరఫరా శాఖ మంత్రిగా పనిచేశారు. తరువాత కాంగ్రెస్, చివరగా తెరాసలో చేరారు.
ఆయన ప్రత్యేకత
మంత్రిగా ఉన్నా స్వయంగా పొలంలోకి వెళ్లి వ్యవసాయం చేసేవారు. అందుకే ఆయనను రైతు నాయకుడు, నిరాడంబర నేత అనేవారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ఎన్నో సేవలు చేశారు. అలాంటి నాయకులను స్మరించుకుంటూ వారికి గణ నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్, ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముజామిల్, నర్సింలు, ఆంజనేయులు, బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగుంట దేవాలయ మహంకాళి కమిటీ చైర్మన్ సంద్రుగు సతీష్, ఉప సర్పంచ్ రఫీ సర్పంచ్ సాయి కుమార్, చౌదరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాగౌడ్, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, ఆగం, మోహన్, సోమ వెంకటేష్, మహేష్, అశోక్, జగన్ గౌడ్, రాజు, నదీమ్, అంజ గౌడ్, తయాబ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు,

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యం లో 1000 రోజుల ప్రజా పాలన

**సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్**
సంక్షేమం నుండి ప్రపంచ స్థాయికి
2లక్షల వరకు రుణమాఫీ
25 లక్షల పైగా రైతు కుటుంబాలకు విముక్తి
రైతు భరోసా 36000 కోట్లు
9 రోజుల్లోనే 9 వేల కోట్లు జమ
వరిలో దేశం లో నెం..1
పంజాబ్ నీ అధిగమించిన తెలంగాణ
1.47 కోట్ల ధాన్యం కొనుగోళ్లు
తెలంగాణ రైతులకు రెండు సీజన్లలో 35,077 కోట్లు చెల్లింపు
మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణశీ
335 కోట్ల ప్రయాణాలు
11 వేల కోట్లు మహిళా సంక్షేమానికి కృషి
గృహ జ్యోతి పథకం ద్వారా:200 యూనిట్లు ఉచితం
53 లక్షల కుటుంబాలకు 10 కోట్ల జీరో బిల్లులు
రూపాయలు 500 గ్యాస్ సిలిండర్
43 లక్షల కుటుంబాల ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా
కల్యాణ లక్ష్మి పథకం కింద 4709 కోట్లు
1 కోటి 68 లక్షల మంది ఆడబిడ్డల కు అండ
మహిళా సంఘాలకు 60,487 కోట్ల లింకేజీ
4.54 లక్షల సంఘాలకు 1900 కోట్ల వడ్డీ రాయితీ
3.38 కోట్ల మందికి ఆహార భద్రత
మొదటి విడుతలో 4.50 లక్షల మందికి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు
ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల రూపాయలు
రెండో విడుతలో 2.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు
ఒక్కో కుటుంబానికి రూ 5 లక్షలు
తెలంగాణ తలసరి ఆదాయం 4,18,931 కోట్లు
జాతీయ సగటు కంటే 91% అధికం
43.01 లక్షల మంది ప్రజలకు పెన్షన్లు
రూ 30.089 కోట్ల సామాజిక భద్రత
కుల సర్వే పూర్తి
1.12 కోట్లకు పైగా కుటుంబాల నమోదు
ఎస్సీ వర్గీకరణ అమలు ముందడుగులో దేశం లోనే తొలి రాష్ట్రం తెలంగాణ
బీసీ లకు 42% తెలంగాణ శాసన సభ లో ఆమోదించడం
12 వ వేతన సవరణ ద్వారా 1.11 కోట్ల కార్మికులకు ప్రయోజనం
105 యంగ్ ఇండియా స్కూళ్లు
ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్
22 లక్షల మందికి పోషక ఆహారం
అల్పాహారం,పాల ద్వారా 720 కోట్లు
మెగా డిఎస్సి ద్వారా 10,006 ఉపాధ్యాయులు
ఒకే దఫాలో నియామకాలు
11 లక్షల మందికి స్కాలర్షిప్ లు
ఉస్మానియా విశ్వ విద్యాలయానికి 1000 కోట్లు



72000 ప్రభుత్వ ఉద్యోగాలు
ప్రజాప్రభుత్వ హయాంలో నియామకాలు
యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ
నైపుణ్యాలకు కొత్త వేదిక
90,000 యువతకు నైపుణ్య శిక్షణ
టీ హబ్ ,టీ వర్క్స్,టాస్క్,వి హబ్
ఆరోగ్య శ్రీ రూ 10 లక్షల పెంపు
5 లక్షల రెట్టింపు
2000 పడకలు 2700కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి
తెలంగాణ రాష్ట్రం లో 9 కొత్త మెడికల్ కాలేజీలు
మరో 17కాలేజీలు నిర్మాణం లో
నిమ్స్ లో 2000 కిడ్నీ మార్పిడి లు
దాదాపు 1900 మంది పేద ప్రజలకు ఉచిత వైద్య సహాయం
సీఎం సహాయనిధి కింద 2526కోట్లు
5,18,186 మంది కి ఆర్థిక సహాయం
టీ సేఫ్ ఏర్పాటు
ఆహారకల్తి మరియు డ్రగ్స్ ముప్పుపై ఉక్కుపాదం
ఈగల్ అనే సంస్థ ఏర్పాటు చేసి డ్రగ్స్ పై ప్రత్యేక చర్యలు

షీ టీమ్స్ బరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి
మహిళలు మరియు చిన్న పిల్లలభద్రత ప్రత్యేక దృష్టి
భూ భారతి చట్టం తో భూ పరిపాలనలో సమగ్ర సంస్కరణలు తేవడం
1,06,598 పెండింగ్ ఫైళ్ల పరిష్కారం
పాలనలో వేగం మరియు జవాబుతనాన్ని తేవడం
36 శాఖల్లో 100% ఈ- ఆఫీస్
కాగితపు రహిత పాలన
దేశం లో తొలి డిజిటల్ క్యాబినెట్
పూర్తి స్థాయి పేపర్ లెస్ మంత్రివర్గ సమావేశం
360 ఎఎ రీజనల్ రింగ్ రోడ్డు
హైదరాబాద్ చుట్టూ కొత్త వలయం
మెట్రో రెండో దశ 122.9 ఎఎ
ఏడు కొత్త కారిడార్లు
హైడ్రా 60 వేల కోట్ల ఆస్తుల పరిరక్షణ
1,045 వేల ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
మూసి పునరుజ్జీవం 55 ఎఎ
355 పైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు
2026 లోన్ మరో 40 కొత్త కేంద్రాలు
రైజింగ్ సమ్మిట్ కు 5.75 లక్షల కోట్లు
100 అవగాహన ఒప్పందాలు
టీజీ ఐ పాస్ రూ 1.29 లక్షల కోట్లు
26,608 యూనిట్లకు పెట్టుబడి ఆమోదాలు
ఐ టీ ఎగుమతులు 3.97 లక్షల కోట్లు
12.14 లక్షల ప్రత్యేక ఐ టీ ఉద్యోగాలు
తొలి నెట్-జీరో స్మార్ట్ సిటీ
భారత్ ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శం

ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయి కానీ ప్రతిపక్షపు పాపపు పార్టీ బీఆర్ఎస్ మరియు పాపాత్ములు బీఆర్ఎస్ నాయకులు ,,తెలంగాణ ద్రోహులు ,ఇవాళ ఓర్వలేక మా ప్రజా ప్రభుత్వం మీద మాట్లాడతున్నారు.. కనీసం ఫార్మ్ హౌసుల్లోనుండి ఇప్పటివరకు తెలంగాణ ప్రజల కోసం బయటకు రాని వ్యక్తి కేసీఆర్ గారిని ,తెలంగాణ రాష్ట్ర ప్రజలు తరిమి తరిమి కొడుతారని తెలియచేస్తూ ఇలాగే ప్రజల కోసం పేదల కోసం సంక్షేమాన్ని ఎల్లవేళలా ప్రజా ప్రభుత్వం అందిస్తుందని ,ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం తో మరో 10 సంవత్సరాలు మా కాంగ్రెస్ ప్రభుత్వానికే పట్టం కడతారని తెలియచేస్తున్నాను.. ఇంట్లో గెలిచి రచ్చ గెలువామన్నారు పెద్దలు ,ఇంట్లో కొడుకు ఒకవైపు కూతురు ఒకవైపు ఆగమాగం అవుతుంటే అరికట్టలేని శాతగాని పెద్దమనిషి కెసిఆర్ ,రేపు తెలంగాణ రాష్ట్ర ను ఎం ఉద్ధరిస్తాడని ,ఏ విధంగా మిమ్మల్ని నమ్మి ప్రజలు మోసపోతారని ,,మీరు ఎందుకు ఇంకా ఇంత భ్రమలో బ్రతుకుతున్నారని యూత్ కాంగ్రెస్ తరపున అడుగుతున్నా,, తక్షణమే రాజీనామా చెయ్యకుంటే నియోజకవర్గం మొత్తం లో యూత్ కాంగ్రెస్ తరపున ఆందోళనలు చేపడుతామని హెచ్చరిస్తున్నా....

# కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన రేవంత్ ప్రభుత్వానికి పాలించే నైతిక హక్కు లేదు: నిరంజన్‌రెడ్డి**



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా** కాంగ్రెస్ పార్టీని నమ్మితే ప్రజలు ఆగమవుతారని గతంలో కేసీఆర్ చెప్పిన మాటలు నేడు నిజమయ్యాయని బీఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలను నిరసిస్తూ వనపర్తి రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు, 11 డిక్లరేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలు, రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు ప్రభుత్వ పాలనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయం, విద్యుత్, ఉద్యోగాలు, పరిశ్రమలు, సంక్షేమ రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటా విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పాలించే నైతిక హక్కు లేదని నిరంజన్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ సంక్షేమ పాలన మళ్లీ రావడం తథ్యమని, ప్రజలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**భారీ ఫ్లెక్సీ ప్రదర్శన**

సభా ప్రాంగణంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వివరిస్తూ ఏర్పాటు చేసిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్, బి.లక్ష్మయ్య, నందిమల్ల అశోక్, లక్ష్మారెడ్డి, కృష్ణానాయక్, గంధం పరంజ్యోతి, రాళ్ల కృష్ణయ్య తదితర నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 17వ వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 2.**
యాదాద్రి భువనగిరి జిల్లా
వలిగొండ మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.



మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు జానకిరాములు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మండల, జిల్లా నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప ప్రజానాయకుడిగా వైఎస్సార్‌కు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని నాయకులు పేర్కొన్నారు.

వైఎస్సార్ 1,463 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టి రైతుల, పేదల, సామాన్య ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని తెలిపారు.

ముఖ్యమంత్రి అయిన అనంతరం పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఆయన విశేషంగా కృషి చేశారని కొనియాడారు.

రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు సహా అన్ని వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత వైఎస్సార్‌కు దక్కుతుందని అన్నారు.

ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసిన మహానేతగా వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.

ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి చెరుకు శివయ్య శివయ్య గుండు దానయ్య రేసు బుచ్చిరెడ్డి చలి గంజి పృద్వి చిలుముల సత్తిరెడ్డి రవి మారగోని నరసింహ కాసుల వెంకన్న భక్తిని వరుణ్ బత్తిని లింగయ్య మల్లికార్జున్ తిరుపతి వెంకటేశం రమేషు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.

# పెద్దమందడి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**సాంకేతిక కారణాలతో కొంతకాలం జాప్యం -- రూ.40 కోట్లతో నిర్మాణం**



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా**
పెద్దమందడి మండలంలో రూ.40 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. కొన్ని సాంకేతిక కారణాల వల్ల పనులు కొంతకాలం ఆలస్యమైనప్పటికీ, ప్రస్తుతం పనులు ప్రారంభం కావడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దమందడి మండల అధ్యక్షుడు కొమ్ము వెంకటస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు గతంలో బీమా మోటార్ల ద్వారా నీటి విడుదల, కేఎల్ఐ నీటి సరఫరా, కర్నెతండా లిఫ్ట్ ప్రారంభం వంటి అంశాలపై ప్రెస్‌మీట్లు, ప్రాజెక్టుల సందర్శనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారని ఆయన అన్నారు. అయితే ఆయా పనులు ప్రభుత్వ నిర్ణయాలు, అధికారిక ప్రక్రియలో భాగంగానే జరుగుతున్నాయని తెలిపారు.

ప్రస్తుతం పెద్దమందడి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పాదయాత్రలు, ఇతర కార్యక్రమాల పేరుతో బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంగా కనిపిస్తోందని వెంకటస్వామి విమర్శించారు.

ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను పూర్తి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, పెద్దమందడి రోడ్డు నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరినట్లు ఆయన తెలిపారు.

## ఇల్లందులో ఘనంగా శ్రావణ బోనాల వేడుకలు

**దాసరి గడ్డలో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సీకే న్యూస్:ఇల్లందు ప్రతినిధి:**ఇల్లందు పట్టణంలోని 19వ వార్డు కొత్త బస్టాండ్ ప్రాంతం దాసరిగడ్డలో శ్రావణ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, ఇల్లందు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు, భక్తులకు వారు శ్రావణ బోనాల శుభాకాంక్షలు తెలిపారు.

బోనాల వేడుకల సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన పెట్టుకుని అమ్మవారికి సమర్పించారు. స్థానిక మహిళలు, యువత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో దాసరిగడ్డలో పండుగ వాతావరణం నెలకొంది.

భక్తుల సందడితో ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా కొనసాగాయి.

## మల్లెపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.





**సీ కే న్యూస్ అలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కారంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు.

మహిళా శక్తి మహిళా సంఘం భవన నిర్మాణానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

డ్రైనేజీ, రోడ్ల వంటి స్థానిక సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, ఉపసర్పంచ్ మల్గా మాధవి, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లెపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత




- పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన మహానేత
- ఆరోగ్యశ్రీతో నిరుపేదలకు వైద్య భరోసా
- రైతులు, పేదల జీవితాల్లో భరోసా నింపిన వైఎస్సార్
- వైఎస్సార్ ఆశయాలతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి , సెప్టెంబర్ 02:**దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాయని,పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్సార్ అని డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్ అన్నారు.పేదలు, రైతులు, మధ్యతరగతి కుటుంబాల జీవితాల్లో భరోసా నింపిన నాయకుడిగా వైఎస్సార్ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి సాయిలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు.రేషన్ బియ్యం, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, గుండె ఆపరేషన్లకు వైద్య సహాయం, పింఛన్లు తదితర పథకాల ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు.ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావడం ఆయన పాలనలో కీలకమైన నిర్ణయమని పేర్కొన్నారు.వైఎస్సార్ సంక్షేమ పథకాలు కేవలం ప్రభుత్వ పథకాలుగా కాకుండా పేద కుటుంబాలకు జీవన భరోసాగా మారాయని జాదవ్ ధారాసింగ్ నాయక్ అన్నారు.రైతులకు అండగా నిలవడం, పేదలకు వైద్యం అందించడం, వృద్ధులు, వితంతువులు, నిరుపేదలకు పింఛన్లు అందించడం వంటి నిర్ణయాల ద్వారా ఆయన ప్రజలతో మమేకమయ్యారని పేర్కొన్నారు. అందుకే వైఎస్సార్ మరణించి సంవత్సరాలు గడిచినా ప్రజల హృదయాల్లో ఆయనపై అభిమానం ఏమాత్రం తగ్గలేదన్నారు.వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా మాటలకే పరిమితమైందని జాదవ్ ధారాసింగ్ నాయక్ విమర్శించారు.కొంతమంది పని లేని వ్యక్తులు అక్కడక్కడా దుష్ప్రచారాలు చేస్తూ కాలక్షేపం చేస్తున్నారని అన్నారు.ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేరుస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన హామీలను కూడా అమలు చేసి ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఎన్నికల బరిలోకి వెళ్లి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి నసీరోద్దీన్,పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి సాయిలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.ఎల్లారెడ్డి, పెండ్యాల ప్రవీణ్‌కుమార్ గుప్తా, విద్యాసాగర్, ఎండి.రియాజ్,కోహిర్ రవిశంకర్, కోహిర్ గోపాలకృష్ణ,కోళ్ల పెంటప్ప,పడగాల్ల రాజు,డివై.నర్సింహులు,ఎన్.శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు మల్లప్ప,ఫయాజ్, నయీమ్,స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇక్బాల్, సాయిబాబా, కార్యకర్తలు రహీం, మేరాజ్, మినహాజ్, వైఎస్సార్ అభిమానులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి గుండెల్లో చెరగని జ్ఞాపకం 'వైఎస్సార్'

**– రైతన్నకు భరోసా.. పేదింటికి సంక్షేమం.. సామాన్యుడికి ఆత్మవిశ్వాసం**

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి,సెప్టెంబర్ 02**

ఒక నాయకుడు అధికారంలో ఉండటం సాధారణమే.. కానీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా ప్రజల మనసుల్లో నిలిచిపోవడం అసాధారణం.అలాంటి అరుదైన నాయకుల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఒకరని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,తింసాన్ పల్లి గ్రామ సర్పంచ్ గుడిసె చంద్రకళ శ్రీనివాస్ అన్నారు.పేదల కష్టాలను తన కష్టాలుగా భావించి, రైతన్న కన్నీటిని తుడిచేలా నిర్ణయాలు తీసుకున్న వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.బుధవారం పెద్దేముల్ మండల పరిధిలోని తింసాన్‌పల్లి గ్రామంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని, ఆయన పాలనలో సామాన్య కుటుంబాలకు అందిన మేలును గుర్తుచేసుకున్నారు.

**రైతన్నకు భరోసా ఇచ్చిన నాయకుడు..**

వ్యవసాయమే జీవనాధారంగా బతికే కుటుంబాల్లో రైతు అప్పుల బాధ ఎంతటి వేదనను మిగులుస్తుందో వైఎస్సార్ అర్థం చేసుకున్నారని నాయకులు అన్నారు. రైతు అప్పు తీర్చుకోలేక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రుణమాఫీ వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు.ఒకే ఒక్క సంతకంతో రైతుల రుణభారాన్ని తగ్గించే నిర్ణయం తీసుకోవడం అప్పట్లో రైతు కుటుంబాల్లో కొత్త ఆశలు నింపిందని తెలిపారు.రైతుకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని పేర్కొన్నారు.ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకునే పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలకు ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అండగా నిలిచాయని అన్నారు.



**పేదింట్లో పథకం కాదు.. ఓ భరోసా**

వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కేవలం ప్రభుత్వ పథకాలుగా కాకుండా.. పేద కుటుంబాలకు ఒక భరోసాగా మారాయని నాయకులు పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రి గుమ్మం తొక్కిన పేదవాడికి ఆరోగ్యశ్రీ ఆశగా కనిపించిందని, రైతుకు ఉచిత విద్యుత్ ఊరట కలిగించిందని, రుణమాఫీ రైతు కుటుంబాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని తెలిపారు.

అందుకే వైఎస్సార్ మరణించి ఎన్నో సంవత్సరాలు గడిచినా ఆయన పేరు చెప్పగానే గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజల కళ్ల ముందు ఆయన పాలన, సంక్షేమ పథకాలు గుర్తుకొస్తున్నాయని అన్నారు.ప్రజల అవసరాలను దగ్గరుండి తెలుసుకుని నిర్ణయాలు తీసుకున్న నాయకుడిగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు.

**నేటి ప్రభుత్వ ప్రజా పాలనకు వైఎస్సార్ స్ఫూర్తి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం వైఎస్సార్ ఆశయాలు, సంక్షేమ పాలనను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు.పేదలు, రైతులు, మహిళలు, యువతకు అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. మహానేత భౌతికంగా తమ మధ్య లేకపోయినా.. ఆయన అందించిన సంక్షేమ ఫలాలను అనుభవించిన ప్రతి కుటుంబంలో ఆయన జ్ఞాపకం చిరస్థాయిగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు హానీఫ్,ఉపాధ్యక్షులు పల్లె రవీందర్,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కృష్ణ, తింసాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధారం నాగేష్,గుడిసె నర్సింహులు,సయ్యద్ అలీ,గుడిసె రాఘవేందర్,అశోక్,ప్రభు,బండమీది రమేష్,ఈశ్వర్,వై.ప్రశాంత్,ముల్లగాని సంతోష్,అరుణ్ అనోక్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముత్యంరెడ్డి వర్ధంతి: విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**సెప్టెంబర్ 02 సీ కే న్యూస్ చేగుంట** చేగుంట పట్టణ కేంద్రంలోని, చేగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మాజీ మంత్రి వర్యులు దివంగత చెరుకు ముత్యంరెడ్డి ఏడవ వర్ధంతిని పురస్కరించుకుని వారి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ముత్యంరెడ్డి తనయుడు, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, తొలుత తండ్రి ముత్యంరెడ్డి, దివంగత చిత్రపటాలకు నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... 2009లో ముత్యంరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన నెల రోజుల్లోనే చేగుంటకు జూనియర్ కళాశాలను మంజూరు చేయించారని, నియోజకవర్గంలోని ఆరు జూనియర్ కళాశాలల్లో ఐదింటిని ఆయనే నెలకొల్పారని గుర్తుచేశారు. చేగుంటలో పాలిటెక్నిక్ కళాశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటులో ఆయన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఓటుకు నోటు సంస్కృతిని, అవినీతిని యువత చైతన్యంతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం దసరా లోపు కళాశాలకు సొంత ఖర్చులతో 10 కంప్యూటర్లను సమకూరుస్తానని, మైదానాన్ని పూర్తిస్థాయి స్టేడియంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ఓటములకు కుంగిపోకుండా లక్ష్యాలను సాధించాలని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంద్రగు స్రవంతి సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, శ్రీ శ్రీ మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ సంద్రుగు సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొజామిల్, స్టాలిన్, బాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రమోద్ కుమార్, లెక్చరర్లు నర్సింలు, ఫర్జానా బాలయ్య, విద్యార్థిని, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రుకు శ్రీకాంత్, ప్రవీణ్, భాస్కర్, భాగ్యరాజ్, రాజా గౌడ్, చేగుంట వార్డ్ మెంబర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపల్, మల్లికార్జున్, అధ్యాపకులు, విద్యార్థులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యకు శుభాకాంక్షలు తెలిపిన తాటి బిక్షం

- అంచనాల కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్యేను కలిసి అభినందించిన - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తాటి బిక్షం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సీకే న్యూస్, సెప్టెంబర్ 2: ఇల్లందు ప్రతినిధి : –**తెలంగాణ శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఇల్లందు ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్యను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తాటి బిక్షం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా తాటి బిక్షం ఆధ్వర్యంలో చల్లసముద్రం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అంచనాల కమిటీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో చల్లసముద్రం గ్రామ శాఖ అధ్యక్షులు దొంతు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కావేటి వెంకన్న, మాస భక్తిని రమణ, వార్డు మెంబర్ నరాటి కోటేశ్వరరావు, మహంకాళి పవన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అంచనాల కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే కోరం కనకయ్య నియమితులు కావడం ఇల్లందు నియోజకవర్గానికి గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

# వెయ్యి రోజుల పాలన కాదు. ఇది దగా పాలన.

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతాం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తోట కమలాకర్ రెడ్డి.
- మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు తోట అంజి రెడ్డి.



సెప్టెంబర్ 02 (సీ కే న్యూస్) మిరుదొడ్డి. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నియోజకవర్గ శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల అనుసరం కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ పార్టీ

మొదటి రోజున దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల కేంద్రం లో బాకీ కార్డులు పంపిణీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

ఈ సందర్భంగా తోట కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ..

"ఆరు గ్యారెంటీలకు మంగళం.. 420 హామీలకు పంగనామాలు.. కమిషన్లతో ఊరేగుతున్న రేవంత్ రెడ్డి సర్కార్" అని విమర్శించారు.

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అరాచకాలు పెరిగాయని, వ్యవస్థలు నిర్వీర్యమవుతున్నాయని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.

ఆరు గ్యారెంటీల పేరుతో బాండ్ పేపర్లు రాసిచ్చి, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచినా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని అన్నారు.

"కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పగిస్తే.. దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నాశనం చేసింది" తోట కమలాకర్ రెడ్డి ఆరోపించారు.

పురోగమనం వైపు వేగంగా ప్రయాణించాల్సిన తెలంగాణ, కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనంతో తిరోగమనం వైపు పయనిస్తోందని అన్నారు.

"ఆరు గ్యారెంటీలకు పంగనామాలు పెట్టి, 420 హామీలకు మంగళం పాడి.. వెయ్యి రోజుల పాలన అంటూ ప్రచారం చేసుకోవడం తప్ప, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది" అని విమర్శించారు.

రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు, సాగునీటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, సబ్బండ వర్గాలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మోసపోయాయని ఆరోపించారు.

"ఇది వెయ్యి రోజుల పాలన కాదు.. వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా పీడన. తెలంగాణ రాష్ట్రంపై దరిద్రం దండయాత్రకు వెయ్యి రోజులు. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వంగా మారింది" అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరుపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి ఎండగడతామని తెలిపారు.

రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మిరుదొడ్డి మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు కాసులాబాద్ మాజీ సర్పంచ్ తుమ్మల బాలరాజ్ డాక్టర్ మొగుళ్ల ఐలయ్య ధర్మారం కుమార్ పెద్దమాతరి నవీన్ కుమార్ ధర్మారం బాబు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## 2లక్ష 50 వేలు రూపాయల ఎల్ఓసీ లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కె. టి దొడ్డి మండలం పరిధిలో పాగుంట గ్రామానికి చెందిన రూప ఎ/0 కురువ గురుస్వామి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50 వేలు రూపాయల ఎల్ఓసీ లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచ్ వడ్డేకృష్ణ నాయకులు నవీన్ రెడ్డి, నారాయణ రెడ్డి నాయకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సేవలు మరువలేనివి

రైల్వే గేటు వద్ద జరిగిన వైయస్సార్ వర్ధంతి వేడుకల్లో



రంగాహనుమంతరావు

మధిర సెప్టెంబర్ 02(సికె న్యూస్)ప్రతినిధి.

మధిర లో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి అని మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మండల కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఛావా వేణు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా రైల్వే గేట్ వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకులు రహీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ వర్ధంతి కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై వైయస్సార్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలి

- ఎస్సి, ఎస్టీ కేసుల రహిత జిల్లాగా తీర్చి దిద్దాలి
- పౌరహక్కుల దినోత్సవాన్ని తప్పకుండా నిర్వహించాలి
- ఎస్సి,ఎస్టీ ఉద్యోగులతో సానుకూలంగా వ్యవహరించాలి
- మానవీయ కోణంలో సేవలు అందించాలి
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

సికె న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు, సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీలో సమీక్ష సమావేశం

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల అభ్యున్నతికి అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యుడు కే.లక్ష్మి నారాయణ లుజిల్లా పర్యటనకు రాగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎస్పీ డివి శ్రీనివాసరావు స్వాగతం పలికి.. పుష్పగుచ్ఛం అందజేశారు.

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎస్పీ శ్రీనివాసరావు, కమిషన్ సభ్యుడు కే .లక్ష్మి నారాయణ తో కలిసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు, సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న పథకాలు, సంక్షేమం, అట్రాసిటీ కేసుల పరిష్కారం గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలు అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంఖ్య, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, కులాంతర వివాహాల ఆర్థిక చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, జాబ్ కార్డు కలిగిఉన్న ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తున్న పని వివరాలను అధికారుల ద్వారా సమీక్షించారు.

ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు ఛార్జ్ షీట్ దాఖలు వివరాలు తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద నమోదయిన కేసుల దర్యాప్తు త్వరితగతిన, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారం అందేవిధంగా చూడాలని వివరించారు. ప్రతినెలా చివరి వారంలో మండలాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమావేశాల్లో పాల్గొని, ప్రజల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలు, చట్టాల గురించి అవగాహన కల్పించాలని వివరించారు.

ప్రజలకు మానవీయ కోణంలో సేవలు అందించాలని సూచించారు.

ఖచ్చితంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు.

ఏవైనా అభివృద్ధికి సంబంధించి నిధులు పెండింగ్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విడుదల అయ్యేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల అభ్యున్నతితో పాటు, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా మరింత కృషి చేయాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు.

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో లోని పారిశుధ్య కార్మికులకు ఎస్ బీ ఐ బ్యాంక్ ఖాతాలు తీయించాలని, దీంతో కార్మికులకు భీమా సౌకర్యం ఉందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కు అభినందన

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సేవలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అభినందించారు. జిల్లా కలెక్టర్ అందరికీ ఒకే న్యాయం చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు, ప్రజలకు అందిస్తున్న ఉత్తమ సేవలను కొనియాడారు. ఎస్సీ, ఎస్టీలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. పోలీసులు, ఇతర శాఖల అధికారుల సేవలను అభినందించారు.

కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు క్షేత్రస్థాయిలో అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాల, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ, ప్రతి రోజూ కామన్ మెనూ అమలు చేస్తూ విద్యా బోధన సాగిస్తున్నా మన్నారు. అన్ని విద్యాలయాల్లో ప్రత్యేక అధికారులను నియమించి

తనిఖీ చేయిస్తూ.. విద్యార్థులతో కలిసి భోజనం చేసేలా చూస్తున్నామని, ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎప్పటిక ప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ ఉపకార వేతనాలు, కులాంతర వివాహాల ఆర్థిక సహకారం, అంబేద్కర్ ఓవర్సీస్ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు.

జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలు తెలియజేశారు. కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు వివరించారు. వివిధ దశల్లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం కలిగేలా చూస్తామని అన్నారు. కేసుల దర్యాప్తు పారదర్శకంగా చేపడతామని తెలిపారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ అంబదాసు రాజేశ్వర్ , డీఎఫ్ఓ జో జి,జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం, ఆర్డీఓలు రమాదేవి, బవయ్య , రామకృష్ణ లు, డీఎస్పీలు ప్రసన్నకుమార్ , నరేందర్ , వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు సింధు, విజయ లక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు,వివిధ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కమ్మదనం గురుకులంలో విద్యార్థిని మృతి.. అసలేం జరిగింది?

- క్లాస్‌రూమ్‌లో మృతి చెందిన ఇంటర్ విద్యార్థిని అశ్విని.. ఘటనపై పలు అనుమానాలు
- ఉస్మానియా ఆసుపత్రికి మృతదేహం తరలింపు.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు



సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 2షాద్‌నగర్‌లోని కమ్మదనం గురుకుల పాఠశాలలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంటర్మీడియట్ చదువుతున్న గిరిజన విద్యార్థిని మూడవత్ అశ్విని మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతోంది.

గురుకులంలోని తరగతి గదిలో అశ్విని మృతి చెందినట్లు సమాచారం. ఘటనను గుర్తించిన సిబ్బంది వెంటనే ఆమెను షాద్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు సమాచారం.

విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎస్సై సైదులు ఘటనాస్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

అయితే అశ్విని మృతికి అసలు కారణం ఏమిటన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. వ్యక్తిగత కారణాలా? గురుకులంలో ఏదైనా సమస్య ఎదురైందా? అనే అంశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ లేదు.

మరోవైపు అశ్విని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. పోస్టుమార్టం నివేదికతో పాటు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా అసలు వాస్తవాలు తేలే అవకాశం ఉంది.

విద్యార్థిని కుటుంబ సభ్యులకు సమాచారం ఎప్పుడు అందించారు? ఘటన జరిగిన వెంటనే తీసుకున్న చర్యలేమిటి? అనే అంశాలపైనా స్పష్టత రావాల్సి ఉంది.

అశ్విని మృతికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

## నాగారంలో గృహప్రవేశ వేడుకలకు ఎమ్మెల్యే హాజరు.



సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 2

యాదాద్రి భువనగిరి జిల్లా

వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ బేలిదే నాగేశ్వర్ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఎమ్మెల్యే నూతన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమానికి మండల నాయకులు, జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

గృహప్రవేశ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు, కార్యకర్తలు ఆయనతో ఆత్మీయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశారు.


ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 1లక్ష 75 వేలు రూపాయల ఎల్ఓసీ లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కె. టి దొడ్డి మండలం పరిధిలో పాతపాలెం గ్రామానికి చెందిన ఎరుకలి తరుణ్ ం/0 ఎరుకలి శివప్ప మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్ష 75 వేలు రూపాయల ఎల్ఓసీ లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు కృష్ణ, వంట భాస్కర్, నాయకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రిలీజ్ డేట్‌పై జైలర్-2 క్లారిటీ

పాన్ ఇండియా స్థాయిలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'జైలర్-2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న సినిమా వచ్చే నెలలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే గత కొద్ది రోజులుగా చిత్రబృందం నుంచి ఎలాంటి ప్రమోషనల్ అప్‌డేట్స్ రాకపోవడంతో, సినిమా విడుదల వాయిదా పడనుందంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగింది. ఈ ప్రచారానికి చెక్ పెడుతూ మేకర్స్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు.
ముందుగా ప్రకటించినట్లే అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని స్పష్టం చేస్తూ ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇటీవల విడుదలైన 'అలా బొలేలో' సాంగ్ ఇప్పటికే మంచి రెస్పాన్స్ తెచ్చుకోగా, త్వరలోనే ప్రమోషన్ల స్పీడ్ పెంచేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, ఎస్.జె. సూర్య, హృతిక్ రోషన్, రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తుండగా, సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

## 'హనుమాన్ అంశ్'కి సీక్వెల్ ఉందట

బాలీవుడ్ దర్శకుడు విశాల్ చతుర్వేది దర్శకత్వంలో తెరకెక్కిన ఆధ్యాత్మిక డ్రామా 'హనుమాన్ అంశ్' బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి రూ.50 కోట్ల మార్కును దాటింది. ఆగస్టు 7న విడుదలైన చిత్రం ఎలాంటి భారీ అంచనాలు లేకుండా వచ్చి సైలెంట్ హిట్‌గా నిలిచింది. ఇక ఈ సినిమా సాధించిన విజయంతో మేకర్స్ సీక్వెల్‌ను ప్రకటించారు. చిత్రం క్లైమాక్స్‌లో నీమ్ కరోలి బాబా కథ ఇంకా పూర్తి కాలేదనే హింట్ ఇస్తూ సీక్వెల్‌పై స్పష్టత ఇచ్చారు. ఆగ్రాలోని ఒక మల్టీప్లెక్స్‌లో ప్రేక్షకులతో మాట్లాడిన దర్శకుడు విశాల్ చతుర్వేది, రెండో భాగంలో నీమ్ కరోలి బాబా జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను చూపించనున్నట్టు తెలిపారు. ఆయన జన్మస్థలమైన ఫిరోజాబాద్‌తో పాటు ఆగ్రా, మధుర మరియు ఆయన ఆధ్యాత్మిక ప్రయాణంతో ముడిపడి ఉన్న ఇతర ప్రాంతాల నేపథ్యంలో ఈ కథ సాగనుంది. ఈ చిత్రాన్ని మొదటగా మూడు భాగాలుగా తెరకెక్కించాలని తాను భావించినట్టు దర్శకుడు తెలిపాడు. ఇక ఈ ఆధ్యాత్మిక కావ్యం విశాల్ చతుర్వేది రాసిన 'డివైన్ డిసౌర్' పుస్తకం ఆధారంగా రూపొందింది. ఈ చిత్రంలో నీమ్ కరోలి బాబా పాత్రలో నటుడు శోభినావ్ సత్యా నటించారు. చందన్ ఆనంద్, పూర్ణిమ తివారీ, విహాన్ శెడ్గే తదితరులు కీలక పాత్రల్లో నటించారు.










## ఓజీ యూనివర్స్‌నుంచి అప్‌డేట్ రానుందా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో సాగిన తన ప్రయాణం గురించి దర్శకుడు సుజీత్ ఒక స్పెషల్ మెసేజ్ సోషల్ మీడియాలో పంచుకున్నాడు. తనకు ఎప్పటికీ మరచిపోలేని ఒక అద్భుతమైన అనుభవం పవన్ అని.. చిన్నప్పుడు వెండితెరపై ఆయన మేనరిజమ్, డైనమిక్ స్టైల్, అసమానమైన స్వభావాన్ని చూసి కోట్లాది మంది అభిమానులలాగే తాను కూడా ఆయనకు ఫిదా అయ్యానని చెప్పుకొచ్చాడు. ఒక సామాన్య అభిమానిగా ఆయన సినిమాలను, అందులోని మ్యాడ్‌నెస్‌ను సెలబ్రేట్ చేసుకుంటూ పెరిగిన తాను, ఈ రోజు ఆయనను స్ట్రెయిట్‌గా డైరెక్ట్ చేసే స్థాయికి చేరుకుంటానని ఎప్పుడూ ఊహించలేదని సుజీత్ ఎమోషనల్ పోస్ట్ చేశాడు. థియేటర్లలో ఆయన ప్రతి మూవ్‌ను ఆరాధిస్తూ ఈలలు వేసిన స్థాయి నుండి... కెమెరా వెనుక నిలబడి స్వయంగా ఆయనకే "యాక్షన్" చెప్పే రోజు రావడం నిజంగా ఒక కలలా అనిపిస్తోందని.. కాలం తనను ఆయన అభిమాని స్థాయి నుండి, ఆయనతో కలిసి ఓ అద్భుతమైన ఘట్టాన్ని క్రియేట్ చేసే దిశగా నడిపించిందని.. తన జీవితంలో మొదట తన ఆరాధ్య హీరోగా ఉన్న పవన్ కళ్యాణ్, ఇప్పుడు తన 'ఓజీ'గా మారడం తన అదృష్టమని.. ఆయన జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, అభిమానుల కోసం ఓజి యూనివర్స్ నుండి ఒక చిన్న గిఫ్ట్‌ను ఇవ్వనున్నట్టు సుజీత్ చెప్పుకొచ్చాడు. అది 'ఓజీ' యూనివర్స్ నుంచి రానున్న అప్‌డేట్‌గా ఫ్యాన్స్ భావిస్తున్నారు.

## శ్రీకృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్..

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఆయన నటిస్తున్న తాజా చారిత్రాత్మక చిత్రం 'దేవరాయ' టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సుదీప్ ప్రసిద్ధ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో కనిపించనున్నారు. "కన్నడ రాజ్య రామ రమణ.. మూరు రాయరా గండ.. ఆంధ్ర భోజ.. శ్రీకృష్ణదేవరాయ" అనే పవర్‌ఫుల్ బిరుదులతో ఈ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో సుదీప్ కిచ్చా 'దేవరాయ'గా వెండితెరపై అలరించనున్నారు. ఈ పాన్-ఇండియా మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తుండగా, సినిమాను 2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీప్ పుట్టినరోజు కానుకగా విడుదలైన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు.




## 'ప్రతి అడుగూ.. పదిమందికి మేలు చేసేందుకే'

తనను గెలిపించిన పిఠాపురం ప్రజలకు ఒక ప్రజాప్రతినిధిగా కాకుండా, కుటుంబ సభ్యుడిలా పవన్ కల్యాణ్ అండగా నిలుస్తున్నాడని చిరంజీవి అన్నారు. నేడు పవన్ పుట్టినరోజు సందర్భంగా ఎక్స్ వేదికగా చిరు శుభాకాంక్షలు తెలిపారు. తమ్ముడిని చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు. పవన్ సంకల్ప సాధకుడని ప్రశంసించారు. "నిబద్ధత, బాధ్యత, అనుక్షణం ప్రజలకు మంచి చేయాలనే చిత్తశుద్ధి.. ఇవన్నీ మా కల్యాణ్ బాబులో చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. తాను చేసే ప్రతి పనిలో పూర్తిగా నిమగ్నమవుతూ, తన ప్రతి అడుగూ పదిమందికి మేలు చేయాలనే తపనతో వేస్తాడు. మా కుటుంబంపై ఎంత ప్రేమ చూపిస్తాడో.. తనను నమ్మిన ప్రజలపైనా అంతే ప్రేమ చూపిస్తాడు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల మౌలిక అవసరాల కల్పన కోసం అంకితభావంతో పనిచేస్తూ.. పాలనలో తనదైన ముద్ర వేస్తున్నాడు. ఏళ్లుగా పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తూ, మారుమూల ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తున్నాడు. పవన్‌ను ఇలా చూస్తుంటే ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించే కల్యాణ్ బాబు.. ప్రతి అడుగులోనూ విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అని చిరంజీవి తన పోస్టులో రాసుకొచ్చారు.







## 'నేపాల్.. నువ్వు ఒంటరివి కావు'

కరోనా లాక్డౌన్ కష్టకాలంలో వలస కార్మికులకు అండగా నిలిచి 'రియల్ హీరో' అనిపించుకున్నారు నటుడు సోనూ సూద్. ఇప్పుడు నేపాల్ వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చారు. ఇటీవల నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో 1000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన నిత్యావసరాలు, సహాయక సామగ్రితో నేపాల్ రాజధాని కాఠ్మాండూ వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. సోషల్ మీడియా వేదికగా కొన్ని విషయాలు పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. "పునరావాస కేంద్రాల్లోని చిన్నారులను చూస్తుంటే మనసు ముక్కలవుతోంది. చాలామంది పిల్లల తల్లిదండ్రులు వరదల్లో కనిపించకుండా పోయారు.

మనమెంత నిస్సహాయులమో వాళ్లను చూస్తే అర్థమవుతోంది. నేను ఓ పునరావాస కేంద్రానికి వెళ్లినప్పుడు క్రిస్టినా అనే 8 ఏళ్ల చిన్నారిని కలిశాను. తమ్ముడితో ఉన్న ఆ పాప నావైపు చూసి నవ్వుతూ.. 'అంతా సర్దుకుంటుంది' అని చెప్పింది. నేను కారు ఎక్కే వరకు ఆ చిన్నారి నా వెంటే ఉంది. ఆ పాపను దత్తత తీసుకోవాలనిపించింది. కానీ ఏమీ చేయలేని స్థితిలో ఉన్నాను" అని సోనూ సూద్ ఆవేదన వ్యక్తం చేశారు. "మనం సురక్షిత ప్రాంతాల్లో ఉన్నందుకు అదృష్టవంతులం. మీరెంత బిజీగా ఉన్నా.. ఇలాంటి కుటుంబాల కోసం కాస్త సమయం కేటాయించండి. మీకు చేతనైనంత విరాళాలు పంపండి. ఇలాంటి విపత్తులు వచ్చినప్పుడు ఆదుకోవడం ప్రభుత్వం, మంత్రుల బాధ్యత మాత్రమే అనుకోవద్దు. ఒక మనిషిగా, భారతీయుడిగా ఇది మనందరి బాధ్యత" అని అన్నారు. "వాళ్లు తమ ఇళ్లను, కుటుంబాలను, అందమైన బాల్యాన్ని కోల్పోయారు. మనమంతా కలసి వారికి ఓ కొత్త జీవితాన్ని అందిద్దాం. నేపాల్.. నువ్వు ఒంటరివి కావు" అని సోనూ సూద్ తన ఇన్స్టాగ్రాంలో రాసుకొచ్చారు.

